# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,  పాలెం

Tender Notice No. 1/PJTSAU/PALEM/GROUNDNUT/2021 Dated: 30-04-2021

## టెండరు/బహిరంగ వేలము నోటీసు

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం, నాగర్ కర్నూలు  జిల్లా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి సంబంధించిన కదిరి-9  వేరుశనగ కాయలు (విత్తనము కాని - **Non-Seed**) టెండరు/బహిరంగ వేలము వేయబడును.

| క్ర.సంఖ్య | పంట | పరిమాణం (క్వింటాళ్ళలో) | ఈ.ఎం. డి. (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | వేరుశనగ | 907 | 2,00,000/- |

తేది: **13.05.2021** నాడు టెండరు/బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించడమైనది. టెండర్లో పాల్గొను వారు పై పేర్కొన్న విధముగా ధరావత్తు చెల్లించవలెను. టెండరు షెడ్యూలు (ఫారము) ఎ.డి.ఆర్, ఆర్.ఎ.ఆర్.ఎస్, పాలెం కార్యాలయములో  రూ.**500/-** చెల్లించి తేది:**30.04.2021** నుండి **13.05.2021**, **12:00** గం'ల వరకు  కార్యాలయ  పని దినములలో పొందగలరు. నియమ నిబంధనలు టెండర్ షెడ్యూలులో పొందుపొరచడమైనది. పూర్తి వివరములకు ఎ.డి.ఆర్, ఆర్.ఎ.ఆర్.ఎస్,  పాలెం (**8008311779**) గారిని లేక నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త (**7207240582**) గారిని సంప్రదించగలరు లేదా **https://www.pjtsau.edu.in** వెబ్ సైట్ ని సందర్శించగలరు.

**Sd/-**

**అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్**

**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,  పాలెం**

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం

Tender Notice No. 1/PJTSAU/PALEM/GROUNDNUT/2021 Dated: 30-04-2021

### టెండరు నియమ నిబంధనలు

1. టెండరు దారులు రూ.500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే) చెల్లించి టెండరు డాక్యుమెంటును పొందవలెను.
2. టెండరు వేయదలచు వారు కదిరి-9 వేరుశనగ కాయల (విత్తనము కాని - Non-Seed) కొరకు ధరావత్తు డిమాండు డ్రాఫ్ట్ (డి.డి.) "GROUNDNUT SEED HUB RARS PALEM" పేరు మీద తీసుకుని చెల్లించవలెను.
3. సీల్ చేసిన కవరుపై టెండరుదారుడు ఏ సరకు నిమిత్తం టెండరు వేయుచున్నారో స్పష్టంగా వ్రాయవలెను.
4. సరుకు HDPE/గోనె సంచులతో సహా క్వింటాలు ధర వేయవలెను.
5. నిబంధనల ప్రకారం చెల్లించవలసిన GST పన్నును, మర్కెటింగ్ పన్నును మరియు ఇతర పన్నులు అదనంగా చెల్లించవలెను.
6. టెండరు లబ్ధిదారుడు రవాణా మరియు ఎగుమతి, దిగుమతి ఖర్చులు భరించవలెను.
7. సరుకు వారి గమ్య స్థానమునకు చేర్చుటకు పర్మిట్లు కొనుగోలుదారుని బాధ్యత, విశ్వ విద్యాలయం వారు బాధ్యతవహించరు.
8. టెండరు అధిక ధర పెట్టి లబ్ధి పొందిన వారు నాలుగవ వంతు సొమ్ము మరుసటి దినములో "GROUNDNUT SEED HUB RARS PALEM" పేరున అసోసియేట్ డిరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఎ.ఆర్.ఎస్, పాలెం గారికి చెల్లించవలెను. అనుమతుల అనంతరం మొత్తం సరుకుని (10) రోజులలో పూర్తి పైకం చెల్లించి సరుకును తీసుకుపోగలరు. అట్లు కానిచో సదరు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును మరియు ధరావత్తు సొమ్ముపై ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు.
9. టెండరు ఫారము తేది:30.04.2021 నుండి 13.05.2021, 12:00 గం॥ల వరకు కార్యాలయ పని దినములలో అమ్మబడును. పూర్తిగా నింపిన టెండరు ఫారములు తేది: 13.05.2021 మధ్యాహ్నం 01:00 గం॥ల వరకు స్వీకరించబడును. తేది: 13.05.2021 మధ్యాహ్నం 02:00 గం॥లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.
10. టెండరులో గిట్టుబాటు ధర రాని యెడల సరుకును బహిరంగ వేలం వేయుటకు లేదా టెండరును రద్దు చేయుటకు టెండరు కమిటీకి పూర్తి అధికారం కలదు.
11. సరుకును కార్యలయ పనివేళలో అనగా ఉదయం గం"10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారికి సంబంధించిన గోదాములలో తనిఖీ చేసుకొవచ్చును.
12. టెండరును పూర్తిగా కానీ, ఖరారు చేయుటకు మరియు రద్దు చేయుటకు గానీ టెండరు కమిటీకి పూర్తి అధికారం కలదు.
13. టెండరులో చూపబడిన సరుకును ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారి సరుకును నిల్వ ఉంచిన అద్దె గోదాముల (నాగర్ కర్నూల్) నుండి ఎగుమతి చేసుకోవలెను.
14. టెండరుదారుడు గోదాములో ఉన్న సరుకు ఉన్నది ఉన్నట్లుగ తీసుకోవలెను మరియు పది రోజుల లోపు సొంత ఖర్చులతో సంచుల మీద X ముద్రించి సరుకు తీసుకెళ్ళగలరు.
15. ఇ.యం.డి. మరియు తదుపరి చెల్లించిన అడ్వాన్సు మొత్తం చివరి బిల్లులో మాత్రమే జమ చేయబడును.
16. టెండరు విషయంలో ఏమైనా తేడాలు వచ్చినచో విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ గారి నిర్ణయమే ఖరారు చేయుదురు.
17. GSTIN రిజిస్ట్రేషన్ నెంబరు కల వారు మాత్రమే టెండరులో పాల్గొనగలరు.
18. ఎట్టి కారణము చూపకనే టెండరును పూర్తిగా కానీ, పాక్షికముగా కానీ అంగీకరించుటకు మరియు రద్దు చేయుటకు టెండరు కమిటీ సర్వ అధికారములు కలవు.
19. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలో అనగా ఉదయం గం.10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం (8008311779) గారిని లేక నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త (7207240582) గారిని సంప్రదించగలరు.